ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 29.08.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ-సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువును పొడిగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు.

2. రాష్ట్రంలో వివాదరహిత భూములన్నింటినీ ఏడాదిలోగా సర్వే చేసి రైతులకు పట్టాలిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

3. ఎంఐఎం పార్టీ ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై సిబిఐ విచారణ జరపాలని తెలంగాణ బీజేపీ డిమాండ్ చేసింది.

4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్- సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌కు లేఖ రాశారు. రాష్ట్రంలో సుమారు 73 లక్షల ఎంట్రీలు ASDD కేటగిరీలో నమోదయ్యాయని, అందులో 45 లక్షల మంది వరకు శాశ్వతంగా తరలిపోయినట్లు వర్గీకరించారని ముఖ్యమంత్రి తెలిపారు. అర్హులెవరూ తమ ఓటు హక్కు కోల్పోకూడదని, దీనికోసం అభ్యంతరాల సమర్పణ గడువును మరో 4 వారాలు

పొడిగించాలని కోరారు. గ్రామసభల్లో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలను చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియలో ఎన్నికల సంఘానికి పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

పీటీసీ, హైదరాబాద్

**సీఈవో**

రాష్ట్రంలో కొనసాగుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 'పై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు , ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నోటీసుల పంపిణీ , విచారణల నిర్వహణపై ఆయన కీలక ఆదేశాలిచ్చారు. ప్రతి నోటీసును బిఎల్ఓలు వ్యక్తిగతంగా అందజేసి రసీదు తీసుకోవాలని, విచారణకు రెండు రోజుల ముందే ఓటర్లకు గుర్తుచేయాలని సూచించారు. 'నో మ్యాపింగ్ ', తప్పుల జాబితాతో పాటు దరఖాస్తులు , అభ్యంతరాల వివరాలను వారానికోసారి రాజకీయ పార్టీలకు అందించాలన్నారు. ప్రక్రియ మొత్తాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని సిఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

RNU HEAD

**పొంగులేటి**

రాష్ట్రంలో వివాదరహిత భూములన్నింటినీ ఏడాదిలోగా సర్వే చేసి రైతులకు పట్టాలిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల మండలాల్లోని 15 గ్రామాల పరిధిలోని 1,061 మంది రైతులకు 1,044 ఎకరాల పట్టాదారు పాసుపుస్తకాలను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని, మొదటి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. పట్టాలు ఉంటేనే రైతులకు రైతు భరోసా, బీమా వంటి సంక్షేమ ఫలాలు అందుతాయని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.

పీటీసీ, నల్లగొండ

**GUTTA SUKHENDAR REDDY**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, కేబినెట్ పనితీరులో స్పష్టమైన మార్పు రావాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వాఖ్యానించారు. ఈరోజు ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ... పార్టీలో వర్గపోరు నష్టం చేస్తుందని, క్రమశిక్షణ తప్పితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెన్షన్లు, రైతు భరోసా హామీలను తక్షణమే అమలు చేయాలని... వివాదాస్పద 22ఏ నిబంధనను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

Desk

**అడ్లూరి లక్ష్మణ్**

రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. వేద పండితులు, ప్రజల అభిప్రాయాల ప్రకారం పనులు చేపడతామన్నారు. అలాగే గోదావరి పుష్కరాల కోసం నియోజకవర్గానికి 117 కోట్లు కేటాయించామని, మరో 40 కోట్లు రోడ్లు, ఘాట్ల నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని మంత్రి వెల్లడించారు.

పీటీసీ, జగిత్యాల

**టీజీ టెట్**

తెలంగాణ ఇన్-సర్వీస్ టీచర్లకు నిర్వహించే టీజీటెట్-2026 పరీక్షల షెడ్యూల్ అధికారికంగా విడుదలైంది. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత విధానంలో 42 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 24 వేల 983 మంది ఉపాధ్యాయులు హాజరవుతున్నారు. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2, 9న రెండవ విడత పేపర్-2 పరీక్షలు ఉంటాయి. పూర్తి వివరాలకు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

పీటీసీ, హైదరాబాద్

**కడియం శ్రీహరి**

పాలిటెక్నిక్‌ను ఇంజనీరింగ్ విద్యలోనే ఉంచాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జీవో 97 తో విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

పిటిసి, జనగాం

**BJP- MIM**

ఎంఐఎం పార్టీ ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్‌పై వచ్చిన తీవ్రమైన లైంగిక వేధింపుల ఆరోపణలపై సిబిఐ విచారణ లేదా కోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని తెలంగాణ బీజేపీ డిమాండ్ చేసింది. బీజేపీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ ఇవాళ హైదరాబాద్ లో మాట్లాడుతూ... రహమత్ బేగ్‌ను క్రమశిక్షణా రాహిత్యం కింద ఎంఐఎం పార్టీ నుంచి తొలగించడం మాత్రమే సరిపోదని, అది న్యాయం అనిపించుకోదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మహిళలు, మైనర్ల భద్రతను పణంగా పెట్టవద్దని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బ్లాక్‌మెయిలింగ్ ఆరోపణలు వస్తున్న వివాదాస్పద వీడియో మూలాలతో పాటు, గతంలో నమోదైన పోక్సో కేసులను కూడా సమగ్రంగా విచారించాలన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా కాలపరిమితితో కూడిన పారదర్శక విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది.

RNU HEAD

**జూపల్లి**

తెలంగాణను ప్రపంచస్థాయి గోల్ఫ్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందులో భాగంగా షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో, అలాగే కృష్ణానది తీరంలోని సోమశిలలో పీపీపీ విధానంలో అంతర్జాతీయ గోల్ఫ్ కోర్సులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గోల్కొండలో నిర్వహించిన 12వ 'తెలంగాణ గోల్కొండ మాస్టర్స్' టోర్నీ మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో పర్యాటకం, క్రీడల ప్రచారానికి దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ సేవలను వినియోగించుకోనున్నట్లు చెప్పారు. సెప్టెంబరు 1 నుంచి 4 వరకు గోల్కొండలో కోటి రూపాయల ప్రైజ్‌మనీతో జరిగే 'తెలంగాణ గోల్కొండ మాస్టర్స్' టోర్నీలో 132 మంది

అంతర్జాతీయ గోల్ఫర్లు పోటీపడతారని తెలిపారు. ఈ పోటీల ద్వారా హైదరాబాద్ గోల్ఫ్ టూరిజం ప్రపంచవ్యాప్తం అవుతుందని కపిల్ దేవ్ ధీమా వ్యక్తం చేశారు.

పీటీసీ, హైదరాబాద్

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. కాగా నెలవారీగా ప్రసారమయ్యే ఈ రేడియో కార్యక్రమంలో ఇది 137 వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్‌లో, న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. అలాగే, ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పీఎంఓ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసారం ముగిసిన వెంటనే ఈ కార్యక్రమ తెలుగు అనువాదాన్ని వినవచ్చు.

**NSD**

**ఎన్. రాంచందర్ రావు**

కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను ఓటు బ్యాంకుగానే వాడుకుందని, మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా వారి సాధికారతకు కృషి చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. మహబూబ్‌నగర్ మైనారిటీ మోర్చా సమావేశంలో మాట్లాడిన ఆయన, కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

Byte: ఎన్. రాంచందర్ రావు

పీటీసీ, మహబుబ్ నగర్

**ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సెప్టెంబర్ 26 నుండి 29 వరకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ఆకాశావాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్

పీటీసీ, సిరిసిల్ల

**WEATHER UPDATE**

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో  రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ, రేపు తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. హైదరాబాద్ లో జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఉమ్మడి మహబుబ్ నగర్,రంగారెడ్డి సహ్ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**PN**

**నిర్మల్**

మహిళా పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ జిల్లా డీఆర్డీవో విజయలక్ష్మి సూచించారు. కలెక్టరేట్లో నిర్వహించిన మహిళా సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంకు, కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలోని 'ర్యాంప్' కార్యక్రమం మంచి వరం అన్నారు.

పీటీసీ, నిర్మల్

**వనపర్తి**

నేపాల్ ఆకస్మిక వరదల్లో వనపర్తి జిల్లా వీపనగండ్లకు చెందిన పుట్ట శ్వేత చిక్కుకోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. మానససరోవర్ యాత్రకు వెళ్లిన ఆమె ఆచూకీ కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో లభ్యం కావడం లేదని అధికారులు తెలపడంతో... శ్వేత కోసం ఆమె భర్త, సోదరుడు కాఠ్మాండు చేరుకున్నారు.

పీటీసీ, వనపర్తి

**ఆసిఫాబాద్**

GNSS రోవర్ విధానంతో ఖచ్చితమైన భూ రికార్డులు లభిస్తాయని ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత తెలిపారు. దహేగాంలో జరుగుతున్న రీ-సర్వేను పరిశీలించిన ఆమె, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పీటీసీ, ఆసిఫాబాద్

**జనగాం**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జనగామ కలెక్టరేట్‌లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, క్రీడా పోటీల విజేతలకు పతకాలు అందజేశారు.

పీటీసీ, జనగాం

**పన్ను బకాయిలు వరంగల్**

భారీగా పన్ను బకాయిలు ఉన్న డిఫాల్టర్లపై ఆర్‌ఆర్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రేటర్ వరంగల్ బల్దియా కమిషనర్ టి. వెంకన్న ఆదేశించారు. ఆస్తి , నీటి పన్నుల వసూళ్లలో వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని అధికారులకు సూచించారు.

పీటీసీ, వరంగల్

**పోచారం**

అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోవద్దని, సర్ నోటీసుల సమగ్ర పరిశీలనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సూచించారు. ఆయన స్వగ్రామం పోచారంలో లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఆయన, వీటివల్ల రేషన్ పంపిణీలో పారదర్శకత పెరుగుతుందన్నారు.

పీటీసీ, కామారెడ్డి

**మహబూబాబాద్**

మహబూబాబాద్‌లో ఇన్‌చార్జి మంత్రి సమీక్ష ఉన్నందున, ఎల్లుండి జనగామ జిల్లా స్థాయి 'ప్రజావాణి'ని రద్దు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. అయితే డివిజన్, మండల స్థాయి ప్రజావాణిలు యథావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

పీటీసీ, మహబూబాబాద్

**గద్వాల**

జోగులాంబ గద్వాల జిల్లాలోని రైతులు తప్పకుండా పంటల వివరాలు నమోదు చేసుకోవాలని ఎర్రవల్లి మండల వ్యవసాయ అధికారి సురేష్ గౌడ్ అన్నారు. ఎర్రవల్లి మండలం రాజా శ్రీ గార్లపాడు, ధర్మారం, వల్లూరు గ్రామాల ల్లో వాలంటీర్లు నిర్వహిస్తున్న పంటల నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

పీటీసీ, గద్వాల